# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక -169 గురువారం 12-12-2024 పేజీలు -8 వెల.రూ 3




## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన.. మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది జర్నలిస్టు డైరీ దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు - 8790413465

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ,
2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు

-మిగతా 3 లో



## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

హైదరాబాద్,
గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను

-మిగతా 3 లో



## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

- అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

హైదరాబాద్,
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.

-మిగతా 3 లో

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం
# సహాయం

### మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



- యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థుల సత్తా
- యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్,
యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి

-మిగతా 3 లో





## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.

-మిగతా 3 లో




# విద్యా వైద్యం ఉచితంగా చేయండి

- -ఇంకా ఏ పథకాలు వద్దు
- -ఎవరు అడిగారు మిమ్మల్ని అన్ని ఉచితాలు ఇవ్వండని ?
- -ఆ భారం ఎవరిపైన ?
- -ఉచితాలతో ప్రజలను దద్దమ్మలను చేస్తున్నారు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ)
భారతదేశంలో రోజు అనేకమంది చనిపోతున్నారు. అందులో సరైన వైద్యమందక చనిపోతున్న వారి సంఖ్య మూడో వంతు ఉంటుంది. డబ్బులు లేక వైద్యం చేయించుకోలేక చనిపోవడం పత్రికలలో నిత్యం కథనాలు రావడం మనం చూస్తూనే ఉన్నాం. ప్రభుత్వాలు పథకాలు ప్రవేశపెడుతున్నారే తప్ప అవి సరైన దిశగా అమలు కావడం లేదు అనేది మరో వాదన. ఇక విద్య ధనిక వర్గాలకే పరిమితమవుతుంది. దేశంలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత స్థాయి విద్య వరకు కార్పొరేట్ స్థాయిలో ఉండడం వల్ల పేదలు చదువుకోలేకపోతున్నారనేది వాదన బలంగా వినిపిస్తుంది. ఏదేశం అభివృద్ధికైనా పునాదులు విద్య, వైద్య రంగాలు ముఖ్యంగా యూరప్ దేశాలు, చైనా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, ఇజ్రాయెల్, తైవాన్, వియత్నాం, క్యూబా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు అనేక రంగాల్లో మన కంటే, ఆ మాటకు వస్తే మిగిలిన దేశాలు కంటే ముందంజలో ఉండటానికి ఈ రెండు రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడమే. అదే మన దేశంలోనైతే... ఈ రంగాలకు వెచ్చిస్తున్న మొత్తం స్థూల జాతీయ ఉత్పత్తిలో 3 శాతం లోపే. వైద్య రంగానికి అయితే మరీ తక్కువగా 1.82 శాతం నిధులనే బడ్జెట్ లో కేటాయిస్తున్నారు. అందువల్లనే సంపన్నులు, ఉన్నత మధ్య తరగతి ప్రజలు వైద్య విద్య, మరెన్నో నూతన కోర్సులు చదవుటానికి విదేశీ బాట పడుతున్నారు. మేధోవలసలు

-మిగతా 3 లో



## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్,
సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదుఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని

-మిగతా 3 లో

-మిగతా

# ఢిల్లీల్లో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## అధ్వాన స్థితిలో గాలిలో నాణ్యత




**న్యూఢిల్లీ,**
ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# ఉగ్రవాదుల కుట్ర భగ్నం



శ్రీనగర్,
జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాద కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధశారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడికి చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. విచారణ అనంతరం బ్యాగ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ అమర్చినట్లు గుర్తించారు. భద్రతా బలగాలు ఐఈడీని స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పికొట్టారు. అనంతరం అనుమానాస్పద వస్తువును సైన్యం ధ్వంసం చేసింది.

# అనంతపురంలో నాగుపాము హల్‌చల్



**అనంతపురం**
అనంతపురం నగర శివారుల్లోని టీవీ టవర్ సమీపంలో ఓ మందుబాబు నాగుపాముతో ఆటలాడుతూ హల్‌చల్ చేశాడు. కదిరి-అనంతపురం హైవే పక్కన కూర్చొని పామును చేతిలో పట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పాము పడగ విప్పగా చేత్తో అటూ ఇటూ ఆడిస్తూ పట్టుకున్నాడు. మెడలో వేసుకుని అటూ ఇటూ తిరిగాడు. దగ్గరకు వస్తే పాము విసిరేస్తానంటూ స్థానికులను భయపెట్టాడు. అయినా ఆ పాము ఇతడిని కాటు వేయకపోవడం గమనార్హం. ఇంతలో కొంత మంది మందుబాబును మందలించి పామును సమీపంలోని చెట్లపొదల్లోకి విడిచి పెట్టేలా చేయించారు.

# వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**-నందిగామ, చౌదరిగుడా మండలాలకు రెండు అంబులెన్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్**

**-రూ. 24 లక్షలతో అత్యవసర 108 అంబులెన్సులు సిద్ధం**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ, చౌదరిగూడ మండలాలకు రెండు అంబులెన్స్ లను ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపు రూ.24 లక్షలతో రెండు 108 అంబులెన్సులను సమకూర్చడంతో వాటిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు స్థానిక అదనపు జిల్లా వైద్యాధికారిని డాక్టర్ విజయలక్ష్మి హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి 108 అంబులెన్స్ వాహనాలను లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే




వీర్లపల్లి శంకర్ కు డాక్టర్ విజయలక్ష్మి తదితర వైద్య సిబ్బంది పూలబొకే అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజలు సకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ వ్యవస్థను తీసుకొచ్చారనీ, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని కొనసాగిస్తూ విస్తృత పరుస్తున్నారని అన్నారు. అంబులెన్స్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, డాక్టర్ విజయ లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జాంగా నర్సింలు, నేతలు కొమ్ము కృష్ణ, కుమార స్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నర్సింలు కృష్ణ,శ్రీనివాస్, రాములు గౌడ్, స్థానిక నేతలు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

**-సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం**

**-శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ**

న్యూఢిల్లీ,
ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చునే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు




ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# సిరియా అంతర్యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

**-క్షేమంగా తీసుకొచ్చిన దౌత్యవేత్తలు**

**న్యూఢిల్లీ,**
సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇప్పుడు భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ సంక్షోభం తలెత్తినా.. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్లు' చేపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ వైద్య విద్యార్థులు, ఇతరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ గంగా' చేపట్టిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత



విదేశాంగ శాఖ ప్రకటించింది. జమ్ము-కాశ్మీర్‌కు చెందిన ఈ 44 మంది సిరియాలోని ఇస్లాంలో షియా వర్గానికి చెందిన పవిత్ర స్థలాల్లో ఒకటైన 'సైదా జైనాబ్' వద్ద వీరంతా చిక్కుకున్నారు. సరిగ్గా అదే సమయంలో సిరియా రాజధానిని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకోవడం, 24 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేసిన నియంత మహమ్మద్ అల్ బషీర్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం జరిగాయి. పూర్తి అల్లకల్లోలంగా ఉన్న ఆ దేశం నుంచి తమను స్వదేశానికి పంపాలని అభ్యర్థించారు. వారితో పాటు వేర్వేరు కారణాలతో సిరియాలో ఉంటున్న భారతీయులు కూడా స్వదేశానికి తిరిగొచ్చే ప్రయత్నాల్లో భాగంగా అక్కడున్న భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో వారిని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి పొరుగుదేశం లెబనాన్ రాజధాని బీరుట్‌కు తరలించారు. బీరుట్ నుంచి భారత్‌లోని వివిధ నగరాలకు కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో తమ తమ స్వస్థలాలకు చేరుకునేలా దౌత్యాధికారులు సహకరించారు. అసలే దశాబ్దాలుగా సిరియా అంతర్గతంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కిరాతక ఉగ్రవాద సంస్థగా పేరుమోసిన "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాఖ్ అండ్ సిరియా పురుడు పోసుకున్నది కూడా ఈ దేశంలోనే. ఓవైపు నియంత అల్ బషీర్ పాలన, మరోవైపు "హయత్ తహ్రీర్ అల్-షాం" తిరుగుబాటుదారులు, ఇంకోవైపు ఉగ్రవాదులు.. ఇలా అన్ని రకాలుగా తీవ్రమైన హింస, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న ఆ దేశం నుంచి మిలియన్ల సంఖ్యలో శరణార్థులుగా యూరప్ సహా ప్రపంచంలోని వివిధ దేశాలకు వలసపోయారు. ప్రస్తుతం నియంత పాలన పోయి గతంలో తిరుగుబాటుదారుల పాలన రావడం "పెనం మీద నుంచి పొయ్యి"లో పడ్డట్టుగా మారిందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి తరువాయి)


సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# విద్యా వైద్యం ఉచితం చేయండి చాలు...!

(మొదటి తరువాయి)

పెరుగుతున్నాయి. మనదేశంలో మొత్తం వైద్య సీట్లు 90,825. వీటిలో ప్రభుత్వ కళాశాలలో 43 శాతం పైచిలుకు సీట్లు ఉండగా, మిగిలిన సుమారు సగం పైబడి సీట్లు ప్రైవేటు కళాశాలల్లో ఉండటం వల్ల వైద్య, విద్య సామాన్యులకు అందుబాటులో లేదు. గత మూడు దశాబ్దాలుగా వైద్య వృత్తి చేపట్టేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. సొంత ఇల్లు ఊర్లు వదిలి పట్టణాలు నగరాలకు మకాలు మార్చి కాలేజీ హాస్టల్ చేర్పించి చదివిస్తున్న పరిస్థితి ముఖ్యంగా మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నది. ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలు సీట్లు తక్కువ ఉండటం, అదే సమయంలో భారతదేశంలో ఉన్న సుమారు 261 ప్రైవేటు వైద్య కళాశాలల్లో సీట్లు కొనలేక, ఫీజులు కట్టలేక మన దేశం నుంచి ప్రతీ సంవత్సరం వేల సంఖ్యలో చైనా, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, రష్యా వంటి దేశాలకు వైద్య విద్య కోసం వెళ్తున్నారు. తక్కువ ఫీజు తీసుకుంటున్న ఉక్రెయిన్, చైనా వంటి దేశాలకు వెళ్లి, కనిష్ఠం 20 లక్షల నుంచి 50 లక్షలలోపు ఎంబీబీఎస్ పూర్తి చేసి ఇండియాకు తిరిగి వస్తున్న పరిస్థితి. అందులో భాగంగానే ఉక్రెయిన్ వెళ్లి వేల మంది విద్యార్థులు వైద్య విద్య అభ్యసిస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న రష్యా - ఉక్రెయిన్ యుద్ధంతో మన మనదేశం నుంచి వెళ్లిన విద్యార్థులను స్వదేశం తీసుకుని రావడానికి ఆపరేషన్ గంగా పేరుతో తీవ్రంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కర్ణాటకకు చెందిన వైద్య విద్యార్థి 'నవీన్ శేఖరప్ప' మరణం అందరి మనసులను కలిచివేసింది. మనదేశంలో





ప్రభుత్వం, ప్రైవేటు వైద్య కళాశాలలు మొత్తం 533 మాత్రమే. సుమారు 135 కోట్ల మంది ఉన్న భారతదేశంలో కేవలం 90,825 సీట్లు మాత్రమే ఉండటం, అందులో ఎక్కువ సీట్లు ప్రైవేటు కళాశాలల్లో ఉండటం ఎంతవరకూ సమంజసం%ా%? కనీసం ఇప్పుడైనా ప్రభుత్వాలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. కనీసం 1,50,000 సీట్లు ఉండేటట్లు, అందులో ఎక్కువ సీట్లు ప్రభుత్వ రంగంలో ఉండేటట్లు చూడాలి. వైద్య రంగానికి ఎక్కువ శాతం జీడీపీలో కనీసం 3 శాతం పైబడి నిధులు మంజూరు చేయాలి. నీట్ పరీక్షలో క్వాలిఫై అయిన వారిలో కేవలం 10 శాతం మందికే సీట్లు లభిస్తున్నాయి. ప్రతీ సంవత్సరం 16 లక్షల మంది నీట్ పరీక్ష రాస్తుండగా, వారిలో 8,70,000 పైబడి క్వాలిఫై అవుతున్నారు. వీరిలో సీట్లు దొరక్క, తక్కువ ఫీజులు తీసుకుని వైద్య విద్య అందిస్తున్న విదేశీ కళాశాలలకు%ా% ఉక్రెయిన్ వంటి దేశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. విదేశాల్లో వైద్య చదువులో ఉత్తీర్ణులైన వారు ఇక్కడ ఎఫ్ఎంజిఈలో కేవలం 17 నుంచి 20 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధిస్తున్నారు. అనగా ఇటువంటి విద్యార్థులు ప్రమాణాలు చాలా నాసిరకం అని తెలియవచ్చింది. రష్యాలో చదివిన వారు 13 శాతం, ఉక్రెయిన్, చైనా దేశాల్లో చదివిన వారు 12 శాతం మాత్రమే ఈ 'ఎఫ్ఎంజిఈ' పరీక్ష ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఉక్రెయిన్, చైనా దేశాల్లో చదువులు ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో లేవని బహిర్గతం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే, వైద్య విద్య మనదేశంలో బాగుంది అని భావించవలసి వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ మనదేశంలో 1456 మందికి ఒక ఎంబీబీఎస్ డాక్టర్ మాత్రమే ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది అనగా 80 శాతం మంది పట్టణాలు నగరాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామాల్లో నేటికీ సరైన వైద్య సదుపాయాలు, వైద్యులు అందుబాటులో లేక చాలామంది అవస్థలు పడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. కనుక ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలను తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు



(మొదటి తరువాయి)

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%ా%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

(మొదటి తరువాయి)

కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది.

## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

(మొదటి తరువాయి)

చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరఫు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలి



హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ, మెస్ చార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఈ సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్)ని నియమించుకోవాలని సూచించారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాకపోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు వేయించాలని సూచించారు.

# సంపాదకీయం

## అసద్ పతనం వెనుక..!

పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పై జిహాదిస్టులు తిరుగుబాటు చేసి పదవీచ్యుతుణ్ణి గావించడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. చమురు సంపన్నమైన ఈ ప్రాంతంలో రష్యా, ఇరాన్ పలుకుబడిని దెబ్బతీసి, తన ఆధిపత్యానికి ఎదురు లేకుండా చూసుకోవాలన్న అమెరికా దుష్ట పన్నాగంలో భాగమే సిరియాలో అసద్‌పై తిరుగుబాటు. ఇంతకుముందు అరబ్ ప్రపంచంలో రంగు విప్లవాలను అమెరికా ఎలా ప్రోత్సహించినదీ చూశాం. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు గత దశాబ్దన్నర కాలంగా అమెరికా కుట్రలు పన్నుతూనే ఉంది. ఉగ్రవాదంపై పోరాడుతున్నట్లు బయటకు పోజు పెట్టే అమెరికా, ఇతర పశ్చిమ దేశాల కపట వైఖరి సిరియాలో మరోసారి బట్టబయలైంది. అసద్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అల్‌ఖైదా మూలాలున్న జిహాదిస్టు గ్రూపులకు సామ్రాజ్యవాద దేశాలు అధునాతన ఆయుధాలు, డబ్బు ఇచ్చి ఎలా ఎగదోసిందీ అందరికీ ఎరుకే. సిరియాలో అసద్ నిష్క్రమణ వెనుక ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తుల పాత్ర తక్కువేమీ లేదు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) అధినేత అబూ అహ్మద్ అల్ జొలాని అమెరికా కస్టడీలో అయిదేళ్లు ఉండి 2011లో సిరియాలో తలెత్తిన తిరుగుబాటుకు ముందు విడుదలయ్యాడు. ఆ తిరుగుబాటును లేవనెత్తడంలో జొలానీ పాత్ర ఉంది. హెచ్‌టిఎస్, ఫ్రీ సిరియన్ ఆర్మీ, స్థానిక తీవ్రవాద గ్రూపులను అన్నిటినీ కలుపుకుని సిరియన్ నేషనల్ అలయెన్స్ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసద్ ప్రభుత్వాన్ని కూల్చడమే ఏకైక ఎజెండాగా సిరియాలో అలజడి సృష్టించాడు. పదకొండు రోజుల క్రితం ఇడ్లిబ్‌లో మొదలైన తిరుగుబాటు అలెప్పో, హామ్ పట్టణాలను ఒక్కొక్కదానిని వశపరచుకుంటూ రాజధాని డమాస్కస్‌ను శనివారం రాత్రి ముట్టడించడంతో పారాకాష్టకు చేరింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధ్యక్షుడు అసద్ హింసను నివారించేందుకు శాంతియుతంగా అధికార బదలాయింపునకు వీలుగా దేశం వీడి కుటుంబంతో సహా రష్యాకు వెళ్లిపోయారు. సిరియా ప్రధాని జలీల్ అధికార మార్పిడిలో తిరుగుబాటు దారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించడంతో రాజ్యాధికారం ఇప్పుడు జిహాదిస్టుల చేతుల్లోకి వచ్చింది. సిరియాపై ఆధిపత్యం కోసం విభిన్న గ్రూపుల మధ్య విభేదాలు ఎటువంటి మలుపు తీసుకుంటాయో చెప్పలేం. ఇంతలోనే సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ భీకర దాడులు ప్రారంభించింది. 1967లో యుద్ధం తరువాత కుదిరిన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌లోకి ఇజ్రాయిల్ చొరబడడంపై అరబ్ లీగ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇజ్రాయిల్ దురాక్రమణను ఆపాలని ముక్త కంఠంతో అవి డిమాండ్ చేస్తున్నా అమెరికా, వాటి మిత్ర పక్షాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. అసద్ పతనం తరువాత అమెరికా తదుపరి లక్ష్యం ఇరానేనని వార్తలొస్తున్నాయి. సిరియా పరిణామం తరువాత ఈ ప్రాంత రాజకీయ భౌగోళిక స్వరూపంలో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశముంది. తిరోగామి శక్తుల చేతుల్లో సిరియా భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న భయాందోళనలు సర్వత్రా నెలకొన్నాయి. 1970లో అధికారంలోకి వచ్చిన హఫీజ్ అల్ అసద్‌ను ఆధునిక సిరియా నిర్మాతగా పేర్కొంటారు. ఆయన వారసుడిగా 2000లో పగ్గాలు చేపట్టిన తనయుడు బషర్ అల్ అసద్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేశారు. అయితే, పశ్చిమ దేశాల ఆంక్షలు, అంతర్యుద్ధం వల్ల ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. సుమారు కోటీ 20 లక్షల మంది వలసపోయారు. ఇడ్లిబ్ ప్రావిన్స్‌లోనే సుమారు 20 లక్షల మంది శరణార్థులుగా రోజులు నెట్టుకొస్తున్నారు. తీవ్రవాద సంస్థ అల్‌ఖైదాకు ఒకనాటి శాఖ అయిన హెచ్‌టిఎస్ లక్ష్యం సిరియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే. సున్నీలు, షియాలు, క్రైస్తవులు, అలవిలు, డ్రూజ్‌లు తదితర మతాల ప్రజలు సహజీవనం చేసే ప్రాంతాన్ని లౌకిక రాజ్యంగా తీర్చిదిద్దడంలో అసద్ నేతృత్వంలోని బాత్ పార్టీ విశేషమైన కృషి చేసింది. శాంతి, సౌభాగ్యం, ప్రజాస్వామ్యం, విభిన్న సంస్కృతులు, జాతులు, మతాలతో కూడిన వైవిధ్యాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగడం నేడు సిరియా ముందున్న అతి పెద్ద కర్తవ్యం. ఇందుకోసం సిరియాలోని లౌకిక, ప్రజాతంత్ర శక్తులు సాగించే పోరాటానికి అంతర్జాతీయ కార్మిక వర్గం బాసటగా నిలవాలి. ఈ పోరాటంలో అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా భారత్ సిరియా ప్రజల పక్షాన గట్టిగా నిలబడాలి.

## మానవాళిని కబళిస్తున్న కర్బన ఉద్గారాలు ..



కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన
నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం
పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్
వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు
ఇకనైనా కళ్లు తెరవాలి.

## రైజింగ్ తెలంగాణ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ క్రమంలో ఆ సర్కారుకు, దాని సారథి రేవంత్‌కు, ఆయన మంత్రివర్గ సహచరులకు అభినందనలు, శుభాకాంక్షలు. ఈ ఏడాది కాలంలో తెలంగాణలో ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పించటం ద్వారా ప్రజా పాలనను తీసుకొచ్చామంటూ ప్రభుత్వం చెబుతోంది. కొన్ని విషయాల్లో ఇది వాస్తవమే. వారంలో మూడు నాలుగు రోజులు ముఖ్యమంత్రి సచివాలయంలో కార్యకలాపాలు, సమీక్షలు నిర్వహించటం, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్షాలను కలవటం, హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లోనూ ప్రజావాణిని నిర్వహించి, అర్జీలు స్వీకరించటం, ధర్నాచౌక్‌లో ఆందోళనలకు అవకాశమివ్వటం తదితరాంశాలు ఈ కోవలోనివే. లగచర్ల భూ సేకరణ నిర్ణయం నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గటం కూడా హర్షించదగ్గదే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన్నే జీతాలు, 50 వేలకు పైబడి ఉద్యోగ నియామకాలు, రైతు రుణమాఫీకి పూనుకోవడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు ప్రభుత్వానికి సానుకూలాంశాలు. ఈ ఏడాది కాలంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సన్నాహాలు, పలు కంపెనీలతో ఒప్పందాలు, పెట్టుబడులను ఆహ్వానించటం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మొదలైనవి తమ ఘనతలుగా సీఎం రేవంత్ చెబుతున్నారు. ఇవన్నీ నాణేనికి ఒకవైపు.

ఇక రెండో వైపు చూస్తే గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలు, సర్పంచుల ధర్నాలు, ఆశాల ముట్టడులు, విద్యార్థుల ఆత్మహత్యలపై విద్యార్థి సంఘాల గర్జనలు%ొ% సర్కారును కొంతలో కొంత ఇరకాటంలో పెట్టాయని చెప్పక తప్పదు. వీటిలో కొన్ని రాజకీయ ప్రేరేపితం వల్లే సంభవించాయన్న ఆరోపణలూ ఉన్నాయి. గురుకులాల్లో కొనసాగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ వేసింది, దాని రిపోర్టు వస్తేగానీ నిజానిజాలు నిగ్గుతేలవు.

కానీ ఆరు గ్యారెంటీల అమలుపై తగినంత శ్రద్ధ పెట్టకపోవటం, నిధుల్లేవనే సాకుతో వాటిపై కాలయాపన చేయటాన్ని రాష్ట్ర ప్రజానీకం నిశితంగా గమనిస్తోంది. 'నిధుల్లేవనే సాకుతో ఆరు గ్యారెంటీల అమలును విస్మరించబోం, వాటిని కచ్చితంగా అమలు చేసి తీరతాం%ొ%' అంటూ మంత్రి పొంగులేటి స్పష్టం చేసినా%ొ%'వాటిని ఎప్పటిలోగా, ఎలా అమలు చేస్తారు%ొ%' అనే ప్రశ్న ఉదయించక మానటం లేదు. ఏడాది కాలంగా ప్రభుత్వం చెబుతున్న అప్పులు, వాటికి వడ్డీలు, వాటిపై శ్వేతపత్రాల నేపథ్యంలో%ొ% ఇన్ని అప్పులున్నప్పుడు సంక్షేమ పథకాలను ఎలా నిర్వహిస్తారనే సందేహం వ్యక్తమవుతోంది. దీనిపై స్పష్టతనిచ్చి, సమాధానం చెప్పాల్సిన బాధ్యత సర్కారుదే.

పదేండ్ల బీఆర్ఎస్ పాలనను చూసి, విసిగిపోయిన తెలంగాణ ప్రజానీకం%ొ% అనేక ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్‌కు పట్టంగట్టింది. ఏడాది వరకూ వాటిపై ఓపిక పట్టిన వివిధ తరగతులు%ొ%మెల్లగా ఆందోళనల బాట పడుతున్న వైనాన్ని మనం విస్మరించకూడదు. డీఎస్సీ-2008 బాధితులు, పోడు రైతులు, చేనేత కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, ఆశాలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వికలాంగులు, మహిళలు తమ సమస్యలను పరిష్కరించాలని సర్కారుకు మొరపెట్టుకుంటున్నారు. వీరేగాక ఇతర అనేక సెక్షన్ల ప్రజానీకం డిమాండ్ల సాధన కోసం గొంతెత్తుతున్నారు. తమది ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ ప్రభుత్వం వీటిపై తక్షణం దృష్టి సారించాలి. అన్నప్రాసన్నాడే శిశువు ఆవకాయ పచ్చడి తినలేదు.. కానీ తొలి జన్మదినోత్సవం జరుపుకునే నాటికి కనీసం గోరు ముద్దలైనా తినాలి కదా..? ఇప్పుడిదే ప్రశ్న తెలంగాణ జనాల మదిలో మెదులుతోంది. ఈ వాస్తవాన్ని గమనించి, కాంగ్రెస్ సర్కారు అర్థవంతమైన చర్చలు, సంప్రదింపులు, సమాలోచనలతో సహేతుకమైన ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగాలి. అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించడం అవసరం. అధికారపక్షంగా మేం విజ్ఞతతో, బాధ్యతతో, దక్షతతో వ్యవహరిస్తాం%ొ%' అంటూ 2014లో అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్ఘాటించారు. కానీ ఆచరణలో దాన్ని అమలు చేయని కారణంగా ఆయన ఇప్పుడు ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాల్సిన దుస్థితి. 'రైజింగ్ తెలంగాణ' అంటూ ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ఆ పరిస్థితి రాకూడదని కోరుకుందాం. ఈ కోరిక నెరవేరాలంటే కాంగ్రెస్ సర్కారు పెద్దలు%ొ% తామిచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టి, వ్యక్తిగత విమర్శలు, దూషణలు, భాషణలను తగ్గించాలి. అప్పుడే 'రైజింగ్ తెలంగాణ ' అనే టైటిల్‌కు నిజమైన సార్థకత చేకూరుతుంది. అలా చేసినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండో ఏడాది ఉత్సాహంగా ప్రారంభమవుతుంది.

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేది..?





**–సాక్షాత్తు ఓ ప్రధాన ప్రజాప్రతినిధి వార్డులోనే అక్రమ నిర్మాణాలు**

**–250 గజాలలో సెల్లార్‌తో జి ప్లస్ 7, పెంట్ హౌస్‌ను నిర్మిస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**–చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**గండిపేట్, డిసెంబర్ 11 (జర్నలిస్టు డైరీ) :** నార్సింగి మున్సిపాలిటీలో సాక్షాత్తు ఓ ప్రధాన ప్రజా ప్రతినిధి వార్డులోనే అక్రమ నిర్మాణాలు హెూరెత్తిపోతున్నాయి. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు తమకేం పట్టనట్టుగా వ్యవహరించడంతో నిర్మాణదారులు రెచ్చిపోయి నిర్మాణాలను చేపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతామని చెప్పే అధికారుల మాటలు ఉట్టి మాటలు గానే ప్రజలు పరిగణిస్తున్నారు. ఫిర్యాదులు చేస్తే ఫిర్యాదులను సైతం బుట్ట దాఖలు చేస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో తీసుకునే అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలను చేపడుతూ ఉండడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఓ కీలక ప్రజాప్రతినిధి వార్డులో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. 250 గజాలలో సెల్లార్ నిర్మాణంతోపాటు జి ప్లస్ 7, పెంట్ హౌస్ తో నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అడ్డు చెప్పాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిర్మాణాలను అడ్డగోలుగా చేపడుతున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా చేపట్టాల్సిన నిర్మాణాలలో నిబంధనలు తుంగలో తొక్కి చేపట్టే నిర్మాణాలు మున్సిపాలిటీలో ఎక్కువయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇటీవల హైడ్రా సాహసోపేతంగా నిర్మాణాలను కూల్చివేస్తున్నా కొన్ని నిర్మాణాలను కూల్చివేయడంలో అలసత్వం వహిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

**కీలక ప్రజాప్రతినిధి వార్డులోనే..?**

మున్సిపాలిటీ పరిధిలో ఓ కీలక ప్రజా ప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులోనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడని స్థానికులు మండిపడుతున్నారు. 250 గజాలలో సెల్లార్ తో పాటు జి ప్లస్ 7 పెంట్ హౌస్ నిర్మాణాలను నిర్మించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సామాన్యుడు ఒక అడుగు నిర్మాణం చేపడితేనే జేసీబీలతో దాడులకు తెగపడే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలాంటి నిర్మాణాలను ఎందుకు ఉపేక్షిస్తున్నారు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు అందే తాయిళాలకు లొంగిపోయి ఇలాంటి నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం ఏర్పాటు చేసుకొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారికను వివరణ అడగాలని నార్సింగ్ మున్సిపల్ కార్యాలయం కు వెళ్లగా ఆమె అక్కడ లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఫోన్లోకి కూడా అందుబాటులోకి రాలేదు.

# జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ నటుడు మోహన్ బాబుపై పరిగి పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు






**పరిగి, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ)** నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల కోసం పోరాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ పరిగి పోలీసుస్టేషన్ లో నటుడు మోహన్ బాబుపై ఫిర్యాదు చేశారు. మోహన్ బాబు ఇంటి పంచాయితీ రోడ్డు ఎక్కడంతో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద తన కుమారుడు మంచు మనోజ్ మీడియాను ఆశ్రయించిన నేపథ్యంలో మీడియా కవరేజ్ కు వెళ్ళిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు లోగోని లాక్కొని వారిపై విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ పరిగి, బస్టాండ్ ఎదురుగా పరిగి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు రోడ్డుపై బైఠాయించి మోహన్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పరిగి పోలీసుస్టేషన్ లో మోహన్ బాబుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పరిగి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు, పత్రిక విలేకరులు మాట్లాడుతూ.. మోహన్ బాబు విచక్షణ రహితంగా మీడియాపై పత్రిక విలేకరులపై దాడి చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం రాత్రి పగలు కష్టపడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ రాష్ట్రంలో ప్రతి విషయాన్ని కల్లకు కట్టినట్లుగా సమాజానికి చూపించే మీడియాపై విలేకరులపై విచక్షణ రహితంగా దాడి చేయటాన్ని మేము ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. మీడియా వ్యవస్థకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వానికి ఉంటుందన్నారు. పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడులను ప్రజాస్వామ్యంపై దాడులుగా భావించాలన్నారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులను ఆపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ, మోహన్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్ కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి



**కొందుర్గు, డిసెంబర్ 11 (జర్నలిస్టు డైరీ):** విజయవాడ అసెంబ్లీ చాంబర్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య బీజేపీ పార్టీ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేసిన సందర్భంగా ఆయనను జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జీ విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టీఎస్ మెసా నూతన కార్యవర్గం ఎన్నిక




**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గద్వాల టిఎస్ మెస్సా జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. టిఎస్ మెస్సా జిల్లా అధ్యక్షులుగా పని చేసిన షేక్ బషీర్ అహ్మద్ ను స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకున్న సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ బషీర్ అహ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా షేక్ నదీమ్, వైస్ ప్రెసిడెంట్ లుగా ఎస్ జహురుద్దీన్, మహమ్మద్ కాజా పాషా, జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ రఫీ, మహమ్మద్ మస్తాన్ వలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండీ షేక్‌వలి, రిజ్వాన, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కపిల్ హైమద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు, టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.భీమన్న, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగార్జున్ గౌడ్, కోశాధికారి విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా పౌల్ట్రీ లెజెండ్ దివంగత ఎంపీ శేషయ్య 90 వ జయంతి వేడుకలు





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకట్ రావు ఆద్వర్యంలో దివంగత ఎంపీ శేషయ్య 90 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పాతూరి వెంకట్ రావు మాట్లాడుతూ.. షాద్ నగర్ ప్రాంతంలో పౌల్ట్రీ పరిశ్రమ స్థాపనకు నడుం బిగించి పౌల్ట్రీ రైతులను ప్రోత్సహించి ఈ రోజు ఆసియాలోనే అత్యధికంగా గుడ్లు ఉత్పత్తి జరుగుతున్న ప్రాంతం షాద్ నగర్ అని అన్నారు. ఆనాడు ఆయన కృషి ఫలితంగానే ఈనాడు అందరం ఐక్యంగా పరిశ్రమను నడిపిస్తూ.. ఆయన ఆశయ సాధనలో భాగం అయినామన్నారు. ఆయన ఇచ్చిన స్థలం ప్రోత్సాహంతోనే ఈ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు అయిందని, ఆయన జ్ఞాపకార్థం ఎంపీ శేషయ్య నాగరత్నమ్మ కమ్యూనిటీ ట్రస్ట్ సెంటర్ ను నెలకొల్పి ఆయన విగ్రహాన్ని నెలకొల్పుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవటం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎంపీ శేషయ్య కుమారుడు మన్నవ శరత్, గుదే వసంత రావు, బండారుపల్లి నాగేశ్వర్ రావు, పినపాక ప్రభాకర్, మాక్కపాటి మల్లేశ్వర రావు, పాతూరి సత్యనారాయణ, కుకుట్ల సత్యనారాయణ, జొన్నల గడ్డ శ్రీనివాస్ రావు, కొర్రపాటి శ్రీను, వెంకట్రావు, నాగేశ్వర్ రావు, శివ మోహనరావు, మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్



**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):**
క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు అన్నారు. మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలను బుధవారం కేటిదొడ్డి మండలం నందిన్నె జెడ్పీహెచ్ఎస్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఓటమికి కుంగిపోకుండా నిరంతరం సాధన చేయాలన్నారు. అప్పుడే విజయాలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఎంపిడిఓ కృష్ణమోహన్, ఎంఈఓ, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్వాలను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):**
గద్వాల నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు అపారమైన అవకాశాలున్నాయని, నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును గద్వాల ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న గద్వాల నియోజకవర్గంలో రోడ్డు, రైల్వే రవాణ వ్యవస్థగా పటిష్టంగా ఉందని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీటి లభ్యత అందుబాబులో ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. గద్వాలలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని ఈ సందర్బంగా గద్వాల ఎమ్మెల్యే కోరారు.

## సీఎం కప్ గేమ్స్ దగ్గర మెడికల్ క్యాంప్

**-పాల్గొన్న జిల్లా ఉప వైద్యాధికారిని డాక్టర్ వి. విజయలక్ష్మి**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్ నగర్ స్టేడియంలో ఫరూక్ నగర్ మండల్ ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో ఫరూక్ నగర్ మండలంకు చెందిన విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థుల గురించి షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి మెడికల్ క్యాంపు నిర్వహించారు. అక్కడి విద్యార్థులకు కావలసిన మందులను అందించారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ముస్తకిన్ అహ్మద్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఏఎన్ఎం మంజుల, రవికుమార్, ఆశాలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

**మంచిర్యాల జిల్లా, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ)**
జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో ఫర్నిచర్ తయారు చేయడానికి అక్రమంగా నిలువ ఉంచిన కలపను బుధవారం ఇంధన్ పల్లి రేంజ్ అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. కవ్వాల్ గ్రామంలో కొంతమంది అటవీ నుంచి అక్రమ కలపను తీసుకువచ్చి ఫర్నిచర్స్ తయారు చేసి ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. దీని ప్రకారం గ్రామంలోని ఓ ఇంటిని సోదా చేయగా కవ్వాల్ గ్రామానికి చెందిన ఎండీ ముస్తాక్ అలీ ఇంట్లో నిల్వ ఉంచిన అక్రమ కలపను స్వాధీన పరుచుకొని ఇంధన్ పల్లి రేంజ్ కు తరలించినట్లు రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ తెలిపారు. పట్టుబడిన కలప విలువ సుమారు రూ.35 వేల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రిగా రేవంత్ ఘోర వైఫల్యం

**-ఆశా వర్కర్లపై ప్రభుత్వ ప్రేరేపిత దమనకాండ దారుణం**
**-విద్యాలయాల్లో విషాహారం నిత్యకృత్యం**
**-రాజా వరప్రసాద్**
**-ముఖ్యమంత్రిగా విఫలం అవ్వడమే కాకుండా ఏడాదికాలంగా తన వద్దనే పెట్టుకున్న హోంశాఖ, విద్యాశాఖ పనితీరు విషయంలో రేవంత్ రెడ్డి ఘోరంగా వైఫల్యం చెందారని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ తీవ్రంగా విమర్శించారు.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ)**
ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వేతనాల పెంపు విషయమై ఉన్నతాధికారులకు విన్నవించుకోవడానికి రాజధానికి తరలివచ్చిన ఆశా వర్కర్లపై పోలీసులతో దారుణంగా దాడి చేయించడం, పలువురు ఆశా వర్కర్లు తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలు కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన నాటినుండి అధికార, పోలీసు యంత్రాంగాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాయని, రైతులు, విద్యార్థులు, మహిళలను కూడా చూడకుండా భౌతిక దాడులు చేస్తుండం కాంగ్రెస్ వల్లె వేసే ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. గురుకుల పాఠశాలు, ఇతర ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం, పదుల సంఖ్యలో చిన్నారుల మరణం, వందలాది మంది విద్యార్థులు ఆస్పత్రులపాలు కావడం ముమ్మాటికీ రేవంత్ రెడ్డి చేతగాని పనితీరుకు నిదర్శనమని అన్నారు. దేశంలో అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఇంత దుర్మార్గంగా, మూర?ంగా వ్యవహరిస్తూ అభాసుపాలైన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు ఏడాదిగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరులను జాగ్రత్తగా గమనిస్తున్నారని సరైన సమయంలో కీలెరిగి వాత పెట్టడం ఖాయమని రాజా వరప్రసాద్ స్పష్టం చేశారు.

# తీగాపూర్ గ్రామంలో దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం

**-కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీగాపూర్ గ్రామస్తులు**
**-విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
**-గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**
**-అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేస్తున్న షాద్నగర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :**
మానవ కళ్యాణం కోసం, కళ్యాణహితార్థం దివి నుంచి భువికి దేవతలు దిగివచ్చిన దేవభూమి మన భరతజాతి. ద్వాపర త్రేతా యుగాలలో భరతజాతిలో ధర్మము నాలుగు పాదాల మీద నడుస్తూ ఉండేది. కలియుగంలో ధర్మం ఒకటే పాదం మీద నిలబడి ఉందని పెద్దలంటూ ఉంటారు. మనం ధర్మాన్ని కాపాడాలంటే నూతన దేవాలయాల నిర్మాణం, దేవాలయాల పునః నిర్మాణం, దేవత విగ్రహాల ప్రతిష్ట, ప్రతినిత్యము నిత్య కైంకర్య పూజలు వేదమంత్రాలతో జరపడం వలన ధర్మ అభివృద్ధి జరుగుతుంది. మనము ధర్మాన్ని కాపాడితే, ఆ ధర్మమే మనం కాపాడుతుందని నానుడికి ఈరోజు తీగాపూర్ గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. తీగాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులతో శ్రీ సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, నవగ్రహ ధ్వజ శిఖర ద్వారపాలక భక్తాంజనేయ స్వామి గణపతి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గత మూడు రోజులుగా జరుగుచుండగా ఆ కార్యక్రమానికి బుధవారం ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు ఎమ్మెల్సీని సాదరంగా ఆహ్వానించి సత్కరించగా, అపారమైన భక్తితో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీని వేద పండితులు ఆశీర్వదించి మరింత అత్యున్నత స్థాయిలో పదవులు పొందాలని ఆశీర్వదించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో మూడు రోజుల నుంచి న్యాయవాద బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది బీరంగూడ జగన్మోహన్ రెడ్డి దేవి దేవతలపై అపారమైన నమ్మకం విశ్వాసము ఉంచి ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు జగన్మోహన్ రెడ్డిని అన్నదాత సుఖీభవ అంటూ దీవించారు. తీగాపూర్ లో జరుగుతున్న దేవి దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత అద్భుతంగా ఉందని అక్కడకు విచ్చేసిన భక్తులు సంతోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తజన సందోహంతో పాటు తీగాపూర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బైపాస్.. అనవసరపు లాస్..

**-షాద్ నగర్ నుంచి బస్సులు నడపండి..**
**- ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్ తో ఎమ్మెల్యే సమావేశం..**
**-ప్రయాణీకుల ఇబ్బందులు నివారించాలని సూచన..**
**-సానుకూలంగా స్పందించిన ఆర్ఎం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ)**
షాద్ నగర్ పట్టణాన్ని కాదని బైపాస్ మీదుగా బస్సులు నడుపుతున్నారు.. దీనివల్ల ఇక్కడ ప్రయాణికులు కష్టాలు పడుతున్నారు.. మరోవైపు ప్రయాణికులు లేక ఖాళీ బస్సులతో తిరుగుతున్నారు.. ఇది అవసరమా.. బస్సులను బైపాస్ మీదుగా కాకుండా షాద్ నగర్ మీదుగా నడపండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్ ను కోరారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ ఆర్ఎం, సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల ఇబ్బందుల గురించి ప్రస్తావించారు. బస్టాండ్ లో ఎలాంటి సదుపాయాలు అవసరమైన తాను చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఇతర డిపోల బస్సులను బైపాస్ మీదుగా కాకుండా షాద్ నగర్ మీదుగా నడపాలని సూచించారు. రోజురోజుకు విస్తరిస్తున్న పట్టణ పరిధిలో హైదరాబాద్ లో ఉద్యోగాలు చేసుకునే యువత సంఖ్య పెరిగిందని, అదేవిధంగా వివిధ పనుల నిమిత్తం పెద్ద ఎత్తున ఇక్కడి నుంచి ప్రయాణికులు హైదరాబాదు వెళుతుంటారని, హైదరాబాద్ నుంచి రాత్రి వేళల్లో ఇక్కడికి వస్తుంటారని ఆయన గుర్తు చేశారు. వారికి సరైన బస్సు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు బైపాస్ అనే పేరు ఉన్నప్పటికీ చాలామంది ఇక్కడ బస్సులు ఆపకుండా నేరుగా జడ్చర్ల వైపు వెళుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆర్టీసీ నష్టాలను ప్రభుత్వమే భరిస్తూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం ఏర్పాటు చేసింది కావున ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా ప్రధాన దారులలో బస్సులను కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ఆర్ఎం స్పందిస్తూ వీలైనన్ని ఎక్కువ బస్సులను షాద్ నగర్ బస్టాండ్ మీదుగా నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, అగునూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వాకం

-దళితుల పట్ల ఇంత నిర్లక్ష్యమా
-మెరుగైన వైద్యం కోసం వస్తే వాసన వస్తుందని బయటకు వెళ్ళగొట్టిన డ్యూటీలో ఉన్న డాక్టర్లు
-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్



**మంచిర్యాల, డిసెంబర్ 11 (జర్నలిస్టు డైరీ) :** కాలు జారి కింద పడి పక్కటెముకలు విరిగిన ఓ దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తిని మీ నుంచి వాసన వస్తుందని, దూరంగా ఉండాలని, వెళ్లిపోవాలని తనకు వైద్యం సరిగా చేయలేదు. దీంతో బాధితుడు వైద్యం చేయించుకోకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామానికి చెందిన లింగంపల్లి చంద్రయ్య తండ్రి పేరు రాజం దళిత సామాజిక వర్గానికి చెందిన ఆయన ఆకస్మాత్తుగా కాలు జారి కింద పడిపోయాడు. ముందు బాగాన ప్రక్కటేముకలకు బలమైన గాయం కావడంతో నడి రాత్రి అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు ఎక్స్రే తీశారు. బలమైన గాయాలు తగలడంతో నొప్పి తీవ్రంగా ఉన్నందున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్లో సిటీ స్కానింగ్ తీయించాలని రిఫర్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళటం జరిగింది. ఓపి స్లిప్పు రాయించుకొని క్యూలో నిలబడ్డాడు. డ్యూటీలో ఉన్న డాక్టర్ మీకు వాసన వస్తుందని, వెళ్లిపోండి అని గెంటేశారు. సార్ మాకు భరించలేని నొప్పి వస్తుందని, బెల్లంపల్లికి వెళ్ళామని, అక్కడ డాక్టర్లు పరీక్షించి సిటీ స్కానింగ్ తీయించాలని రిఫర్ చేశారని తెలిపాడు. నీకేం కాలేదని, బాగానే ఉన్నావని వాసన వస్తుందని వెళ్లిపోండని బలవంతంగా గెంటేశారు. అంత నొప్పితో క్యూలో ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో వ్యవహరించకుండా దళితుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్ పై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి, విచారణ జరిపి విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. వెంటనే పేషెంట్ కు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వం అధికారులను హెచ్చరించారు.

## సంగెం లో సీఎం కప్ మండల్ స్థాయి కబడ్డీ ఆటల పోటీలు



**/సంగెం (జర్నలిస్ట్ డైరీ):** సీఎం కప్పు మండల స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు బుధవారం సంగెం మండల్ స్థాయిలో నిర్వహించబడ్డాయి. ఈ కబడ్డీ క్రీడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాములు హాజరై ప్రారంభించారు. సీఎం కప్పు ఫైనల్ మ్యాచ్ కి పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల్ కాంగ్రెస్ యువజన నాయకులు మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రామకృష్ణ హాజరైనారు. ఈ సీఎం కప్పు పురుషులకు కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానం లోహిత, ద్వితీయ స్థానం ఎల్ ఎల్ తండా లు గెలుపొందాయి, మహిళల విభాగంలో ప్రథమ స్థానం లోహిత, ద్వితీయ స్థానం మొండ్రాయి వారు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిడి పి శ్రీధర్, పి డి ముఖర్జీ, పిడి టి శ్రీనివాస్, పిడి రతన్ సింగ్ రాథోడ్, పీఈటీలు శిరీష, పద్మ, మండల కబడ్డీ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మంచిర్యాల, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం, జిల్లా ఖజానా శాఖ అధికారి కార్యాలయం, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయంలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ టీఎన్జీవో సభ్యత్వం తీసుకొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలేశ్వర్, పద్మ తదితరులు పాల్గొన్నారు


# 14 న జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగించుకోండి

-జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి
-ఈ నెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్ రాజీయే రాజమార్గం
-లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**పరిగి, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):** జాతీయ మెగాలోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 14 న జాతీయ మెగాలోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ ఇతర కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలనుకునే వారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్





**పరిగి, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :** వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం పరిగి మండల కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని, విద్యార్థులకు అందించే బియ్యాన్ని పరిశీలించారు. వంట కోసం, తాగునీటి కోసం నాణ్యతను పరిశీలించేందుకు 12 వేల హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో త్రాగునీటిలో ఏదైనా బ్యాక్టీరియా ఉన్నట్టు తెలుసుకోవడానికి ఈ వైల్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. వంట చేసేటప్పుడు, విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం బాగు లేనట్లయితే తిరిగి పంపించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, తహశీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో ఎంఏ కరీం, వసతి గృహాల ప్రిన్సిపాల్ లు హరిత, ఉమా సుజాత లు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల కు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం

-కార్యక్రమాన్ని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ) :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రతి పని దినాల్లో ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమాన్ని పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్బంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, చిన్న పిల్లలకు ఈ రకంగా అల్పాహారం పెట్టడానికి డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారు ముందుకు రావడం చాలా అభిందనీయమన్నారు. పిల్లలు ఉదయం పూట ఇంటిదగ్గర తినకుండా రావడంతో ఆకలితో స్కూలుకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సరిగ్గా వినకుండా చాలా ఇబ్బంది పడుతుంటారని, అంతే కాకుండా సరైన పోషకాలు అందకుండా అర్ధాకలితో అలమటిస్తుంటారని, ఇటువంటి వారికీ ఇది ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు. మానవతా దృక్పథంతో అల్పాహారం అందించడానికి ముందుకు రావడం గొప్ప విషయం అని, డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ, సభ్యులు కళ్యాణి, పద్మావతి, విజయలక్ష్మి, ఏఐజీ డాక్టర్స్ కళ్యాణ్, రోహిత్ తో పాటు కాలనీ వాసులు బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీను, సాంబయ్య, పితాని శ్రీనివాస్, ప్రభాకర్, పూర్ణ, గొర్రెపాటి వివేక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమవుతున్న వైకుంఠధామం






**కొందుర్గు, డిసెంబర్11(జర్నలిస్టు డైరీ) :** కొందుర్గు మండలంలో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వైకుంఠధామల నిర్మాణం చేపట్టింది. కానీ ఇప్పుడు పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. మనిషి చనిపోయిన తర్వాత గౌరవంగా సాగనంపాల్సిన చోట నేడు పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు.. అంతేకాక ఈ వైకుంఠధామం క్వారీకి అతి సమీపంలో ఉండడంతో వారు చేసే బ్లాస్టింగ్‌లకు వీటి పునాదులు కదులుతున్నాయన్నారు. గోడలు బీటలు వాడుతున్నాయని, రాళ్లు పడి బిల్డింగ్ పెచ్చులూడుతోందన్నారు. అంతేకాక వాటర్ ట్యాంక్ దెబ్బతిన్నాయన్నారు. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):** సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు నిర్వహించిన శాంతియుత రిలే నిరసన దీక్ష 5 వ రోజుకు చేరుకుంది. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం విద్యా శాఖలో సమస్యలను పక్కనపెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూలింగ్ సిస్టంను ప్రవేశపెడుతున్నారన్నారు. సీఎం రేవంత్ విద్యా శాఖను తన దగ్గరే పెట్టుకుని విద్యా శాఖలోని సమస్యలను పట్టించుకోవడం లేదని, ప్రస్తుతం సీఎం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్, జేఎల్ అసోసియేషన్ డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ.. ఉద్యమాలు ఒక పద్ధతి ప్రకారం చేయాలని, ఉద్యమాలు చేసేటప్పుడు కొంతమంది నిరుత్సాహపరిచిన వెనకడుగు వేయకుండా 100 రోజులు సమ్మె చేశామన్నారు.



పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రీ ఎంగేజ్ విధానం తొలగించి, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలన్నారు. పీటీఐలకు మిగతా ఎస్ఎస్ఏ ఉద్యోగుల వలే 12 నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు, పదవీ విరమణ బెనిఫిట్స్ కింద మరో రూ.10 లక్షలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల, మానవపాడు, గద్వాల, కేటిదొడ్డి, ధరూర్, కేజిబివిల స్పెషల్ ఆఫీసర్లు ఆసియా బేగం, స్పెషల్ ఆఫీసర్ అనురాధ, శ్రీదేవి. పద్మావతి, ఆఫీసర్ గోమతి, అన్ని కేజీబీవీల నుండి సిఆర్టిలు,పీజీసీఆర్టీలు, నాన్ టీచింగ్ స్టాఫ్, జేఏసి జిల్లా అధ్యక్షుడు ఉషనప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్, సమగ్ర శిక్ష లోని అన్ని విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**- ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**-29 మంది లబ్ధిదారులకు రూ.9.74.5 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 11 (జర్నలిస్ట్ డైరీ) :** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, 29 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.9,74,500 ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహశీల్దార్ పార్థ సారథి, ఆనంద్ సింగ్, ఎంపీడీఓ బన్సీ లాల్ నేతలు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, ఇబ్రహీం, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్ యాదవ్, యాదగిరి యాదవ్, సురేష్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, యాదయ్య, నవీన్, సత్తయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పరీక్షలు





**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):** తెలంగాణ మాథ్స్ ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని హైస్కూల్ లకు సంబంధించిన విద్యార్థులకు జిల్లా స్థాయి గణిత ప్రతిభాపాట పోటీలను బుధవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల(గద్వాల) విద్యార్థి వినయ్ మొదటి బహుమతి, శువ సాయి రెండో బహుమతి, టి.హర్షిత మూడో బహుమతి సాధించారు. తెలుగు మీడియం విభాగంలో జిల్లా మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ (తనగల) విద్యార్థి సుమాంజలి మొదటి బహుమతి, జడ్పీహెచ్ ఎస్ (పులికల్) విద్యార్థి కే. అనూష రెండో బహుమతి, జడ్పీహెచ్ఎస్(తనగల)విద్యార్థి వై.హరిత మూడో బహుమతి సాధించారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ రాష్ట్ర పరిశీలకురాలు శోభారాణి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జహురుద్దీన్, విష్ణు, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం టిఎంఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం గణిత ఉపాధ్యాయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వరద సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కే.అనిత, వైస్ ప్రెసిడెంట్ గా బసవరాజు, జాయింట్ సెక్రటరీగా అగస్టిన్, ట్రెజరర్ గా బి.సమరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బి విష్ణు, అడ్వైజర్ గా జహురద్దీన్ లను ఎన్నుకున్నారు.

## బాధితుడికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి, 11డిసెంబర్ (జర్నలిస్ట్ డైరీ)** రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడియం వెంకటయ్య ఇటీవల కాలుకి చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంకటయ్య ను ఇంటికి వెళ్లి పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి రోల్ మోడల్‌లుగా ఎదగాలి

**గద్వాల జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జర్నలిస్ట్ డైరీ):** తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సాధించి రోల్ మోడల్‌గా ఎదగాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టిజి రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ (బాలుర) లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి పాఠశాలలోనే బస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి, తరగతి గదులు, మెనూ, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, కష్టపడేతత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. చదువుకోవడంతో పాటు దాని అర్థం, ప్రాధాన్యతను తెలుసుకోవాలని, భవిష్యత్తులో ఆ విషయాలు ఎలా ఉపయోగపడతాయో గుర్తించాలని సూచించారు. సీనియర్లు గొప్ప స్థాయిలో ఉన్నారని, వారిలా మనం కూడా ఎదగాలన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు లాజికల్ ఆలోచనతో చదివి, రివిజన్, మోడల్ పేపర్ల ద్వారా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఉదయం, రాత్రి స్టడీ అవర్సను పూర్తిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో 10/10 జీపీఏతో కనీసం ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులవ్వాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా



సన్మానిస్తానని అన్నారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతి ఒక్కరూ రోల్ మోడల్‌గా నిలవాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.





Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s. SRI DIVYA PRINTERS, Plot No.33 & 34, 2nd Floor, Vasthu Colony, LB. Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10, Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana -500035. RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465.